నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 04, జనవరి 2024






## సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు
# వేగవంతం చేయాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

- దమ్మపేట మండలంలో తుమ్మల పర్యటన
- గండుగులపల్లి వద్ద పంపాస్ 4 నిర్మాణ పనులను పరిశీలన
- మంత్రి తుమ్మలతో ఉమ్మడి ఖమ్మం కలెక్టర్లు డాక్టర్ ప్రియాంక అల, విపి గౌతం

2 లో..



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ ) - సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో టన్నెల్ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. బుధవారం దమ్మపేట మండలం, గండుగులపల్లి వద్ద పంపాస్ 4 నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13,500 కోట్లతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు 7 వేల కోట్లు ఖర్చు జరిగినట్లు చెప్పారు.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వినీత్. జీని బదిలీ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రోహిత్ రాజును భద్రాద్రి జిల్లా ఎస్పీగా ప్రభుత్వం నియమించింది.

## మొండివర్రే లో ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియంక అల



2 లో..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసే దిశలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే కాగా గత రెండు రోజులుగా మండలంలో గ్రామసభలు నిర్వహించి అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నారు మొండివర్రే లో ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియంక అల. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మొండివర్రె గ్రామంలో జరుగుతున్న గ్రామ సభకు విచ్చేసి దరఖాస్తులను పరిశీలించారు

## ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై ఉద్యమిద్దాం


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన
తేది: 3-1-2024

2 లో..

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) టి ఎస్ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ మీడియా ప్రకటన.**

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ ఒక ప్రకటన విడుదల

## బూడిద లారీ ఢీకొని వ్యక్తి మృతి



2 లో..

# ప్రజాస్వామిక తెలంగాణ పునర్నిర్మాణానికై ఉద్యమిద్దాం

సందర్భంగా ఆయన విడుదల చేసిన లేఖలో యుఏపీఏ కేసులను రద్దు చేయాలని ఎన్ఐఏ దాడులను ఆపాలని ఎన్కౌంటర్ లేని తెలంగాణ సమాజం కావాలని సిపిఐ ఆఫీస్ పై అనుబంధ ప్రజా సంఘాల పై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయాలని ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ను నిలదీసి ప్రశ్నించండని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్వేత పత్రం ప్రకటించింది తెలంగాణలో శ్వేత పత్రం అంటూ పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించాలి అన్నపురాసులు ఒకచోట ఆఖరి దప్పులు ఒకచోట కేంద్రీకృతమయ్యాయి ఇక్కడ వనరులు కొల్లగొట్టిన తెలంగాణ గత పాలకులు దొరతనాన్ని పునర్నిర్మించి వ్యవసాయ కూలీల పేద రైతుల ఉద్యోగ కార్మిక వర్గాలను కాకా విఫలం చేశారు ఆర్థిక ఉంటూ అంకెల గారిడి చూపిన గత పాలకులు తమ తెలంగాణ ఉద్యమ ప్రాంతంలో మళ్లీ భూస్వామ్య పెత్తందారి గడీల నిర్మాణానికి పునాదులు వేశారు కాళేశ్వరం పేరిట దోపిడి మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి మేడిగడ్డ ప్రాజెక్టులు కోట్లాది రూపాయల ప్రజాధర దుర్వినియోగం ఇలా అంతటా వధించారు ప్రభుత్వాలు ఇచ్చే శ్వేత పత్రాలు అవినీతి గురించి వివరించే అవకాశం లేదు శ్వేత పత్రాలు వాస్తవాలను వెల్లడించవు అందువల్ల వాస్తవాలను ప్రజలకు తెలియపరచండి.

కెసిఆర్ కు అన్ని ఆస్తులు ఎక్కడిది హరీష్ రావు ఏ శ్రమతో వేల కోట్లు ఆ సామి అయ్యాడు కేటీఆర్ కవిత సంతోష్ రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి కాళేశ్వరం ద్వారా మెగా కృష్ణారెడ్డి మీదుగా కుటుంబం పందిన పర్సెంటేజ్ ల వివరాలు ఏంటి సెక్రటేరియట్ కలెక్టరేట్లు శృతి చిహ్నం అంబేద్కర్ విగ్రహం వరంగల్ హాస్పిటల్ ద్వారా చేతులు మారిన కేసీఆర్ కుటుంబానికి చేరిన మొత్తం ఎన్ని లక్షల కోట్లు ప్రజా కంకట నయోముతా ఎన్కౌంటర్ అనంతరం జుట్టు అయినా నాలుగైదు వేల కోట్లు ఎవరికి చేరింది శ్వేత పత్రాల పనికిరావు కదా ఈ ప్రజాధనాన్ని తిన్న కేసీఆర్ కుటుంబాన్ని ఏ ప్రజా కోర్టులో పాలకులు శిక్షించగలరు కేటీఆర్ జన్వాడ ఫాం హౌస్ కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ కవిత మూడు కోట్ల రూపాయల చేతి గడియారం సంతోష్ రావు గ్రీన్ స్కీం బండారం 1100 కోట్ల విజయంతో రూపొందించిన వరంగల్ హాస్పిటల్ మూడున్నర వేల కోట్ల నోరు పెరగని బానిస నాయకులను ఏ ప్రజల్లో నిలదీయాలి శ్వేత పత్రాలు బయటపెట్టిన పాలకులు కేసీఆర్ అక్రమ ఆస్తుల శ్వేత పత్రం విడుదల చేసే ధైర్యం చేయగలరా ఎన్నెన్ని వేల కోట్లు ఎంతెంత అవినీతి ప్రజలకందనంత ఎత్తుకు దిగి కన్ను మిన్ను గానని అహంకారంతో ప్రజా ఆస్తులను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబాన్ని ప్రజల ముందు దూసులవ నిలబెట్టి శిక్షించండి ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారించాలని డిమాండ్ చేయండి కెసిఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీ ఏర్పాటు చేయండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యం చేస్తామని పలుమార్లు ప్రకటించారు ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రజలందరూ డిమాండ్ చేయాలని ఈ డిమాండ్స్ ను ప్రజాపాలనలో అడగండి నిలదీయండి అని ఈ లేఖలో పేర్కొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి -మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన 3 పంపౌస్ నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి కాగా ఈ సీజన్ లో 4వ పంపౌస్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన టన్నెల్స్ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, వేగం పెంచేందుకు కావాల్సిన సాంకేతికతను వినియోగించి పనుల్లో వేగం పెంచాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తి చేయడం వద్ద సత్తుపల్లి ట్రంకు కెనాల్కు, లంకాసాగర్ ప్రాజెక్టుకు నీరు అందించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న భూ సేకరణ, అటవీ భూముల సేకరణ, టన్నెల్ నిర్మాణ పనులతో పాటు జెన్కో పవర్ హౌజ్ టెండరు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఈ సంవత్సరం వర్షాకాలం వరకు వైరా నుండి క్రింది భాగం వరకు గోదావరి జలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దీనివల్ల నాగార్జునసాగర్ నుండి నీళ్లు విడుదల కాని పక్షంలో పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. అందుకనే ప్రాజెక్టు నిర్మాణంలో ప్రాధాన్యత పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. వైరా రిజర్వాయర్కు లింకు కెనాల్ పనులు పూర్తి చేయాలని, లింకు పూర్తి చేయడం వల్ల ఈ సంవత్సరంలోనే వైరా రిజర్వాయర్ కు గోదావరి నీళ్లు అందించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ప్రాజెక్టుకు ఇంకో టన్నెల్ నిర్మించాల్సి ఉన్నందున ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. టన్నెల్ పూర్తి అయితేనే పాలేరు రిజర్వాయర్ కు నీళ్లు వస్తాయని చెప్పారు. సీతమ్మ సాగర్ పవరహౌజ్కు కావాల్సిన అనుమతులు, 3వ టన్నెల్ నిర్మాణానికి అనుమతితో పాటు అక్కడ ఉన్న అటవీ భూములకు అనుమతులు క్లియరెన్సు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రధానంగా అతి కొద్ది ఖర్చుతో వైరా రిజర్వాయర్కు నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇతర సమస్యలన్ని క్లియర్ చేస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు, రానున్న సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అప్పటి వరకు ఎంతమేరకు పనులు జరగాలో అంతవరకు పూర్తి చేయాలని చెప్పారు. దానివల్ల వర్షాలు వచ్చినా పనులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు సమీప గ్రామాలు ముంపుకు గురికాకుండా ఇరువైపులా రక్షణ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రక్షణ గోడలు నిర్మాణం వల్ల గోదావరి 63 అడుగుల వరకు వచ్చిన ఎలాంటి ముంపు సమస్య ఉండదని చెప్పారు. 6.74 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం వల్ల అన్ని మీడియం ప్రాజెక్టులకు నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కలెక్టర్లు డాక్టర్ ప్రియాంక అల, విపి గౌతం, సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈలు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈఈలు అర్జున్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల్లో 5వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

**– తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,**

కొత్తగూడెం సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై 2024–25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తుల ఈ నెల 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పినట్లు చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై తేది. 11–02–2024 న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు అన్ని జిల్లాలలో (ఎంపిక చేయబడిన కేంద్రాలలో) ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని చెప్పారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని, అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు http://tswrels.ac.in ¿±ú http://tgcet.cgg.gov.in ల ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు ఈ నెల 6 వ తేదీ లోపు ఆన్లైన్లో రూ.100/– రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చును.

# మొండివర్రె లో ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియంక అల



ఈ సందర్భంగా సంక్షేమ పథకాల కోసం ప్రజలు చేసుకునే దరఖాస్తులలో ఎటువంటి తప్పులు దొరలకుండా ఫార్మేట్ ను క్రమ పద్ధతిలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు దరఖాస్తుదారుల పుట్టిన తేదీలు ఫార్మేట్లో తప్పనిసరిగా ఉండేలా అధికారులు చూసుకోవాలని తెలిపారు ఈ దిశలోనే ప్రజా పాలన గ్రామసభలను అధికారులు పగడ్బందీగా నిర్వర్తించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తో పాటు నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి మాధవి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి ఆర్ సి హెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సర్ణపాక నాగమణి, ఆర్ ఐ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# బూడిద లారీ ఢీకొని వ్యక్తి మృతి.

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారిలోని టేకులపల్లి మండలంలోని 9వ మైలు తండ గ్రామంలో బూడిద లారీ ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొనగా వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి ఎస్ ఐ రమణారెడ్డి కథనం ప్రకారం తొమ్మిదవ మైలు తండకు చెందిన తేజావత్ సేవ ( 37) అయ్యప్ప స్వామి ప్రసాదం తమ బంధువులకు పంపిణీ చేయుటకు మోటార్ సైకిల్ పై వెళ్లినాడని, టేకులపల్లి నుండి ఇల్లెందు వెళ్తున్న బూడిద లారీ వెనుక నుంచి మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో క్రింద పడిపోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి తో పాటు పాప. నైనిక, బాబు. జై ప్రకాష్ కలరు.

# క్షయ నిర్ధారణ పరీక్ష యంత్రాలను తరలింపును ఆపాలి



## –గత ప్రభుత్వ నిర్ణయాల అమలుపై ఆలోచించాలి

–భద్రాచలం టీ.బీ హాస్పటల్ఎదుట సిపిఎం ధర్నా

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఉన్న క్షయ నిర్ధారణ పరీక్షా యంత్రాలను గత ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు తరలించడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టీబీ హాస్పిటల్ ఎదుట బుధవారం సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు... అనంతరం, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాసరావు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నరసారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాలకు కేంద్రబిందువుగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో గిరిజన గిరిజన పేద ప్రజలకు టీబీ వైద్యం అందుబాటులోకి తేవడం కోసం నాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి కృషి ఫలితంగా టీ.బీ హాస్పిటల్ ను భద్రాచలంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఫలితంగా వేలాదిమంది క్షయ రోగులు పరీక్షలు నిర్వహించుకోవడం, తగు వైద్యం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు టీ.బి హాస్పిటల్ లోని పరీక్షా యంత్రాలను జిల్లా మెడికల్ హాస్పిటల్ కు తరలించాలని గత బి అర్.యస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ఈ అంశంపై గెలిచిన ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర పేద ప్రజలు పెద్ద సంఖ్యలో క్షయ వ్యాధికి గురవుతున్నారని వారికి అందుబాటులో ఉన్న ఈ వైద్య పరికరాలను, తరలించడం తక్షణమే నిలిపివేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్షించి భద్రాచలం కేంద్రంగానే టీబీ వైద్య పరీక్షలను యంత్రాలను ఉంచాలని ఈ ప్రాంత ప్రజలకు టీబీ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతామహాలక్ష్మి, ఎన్ నాగరాజు, ఎంవీఎస్ నారాయణ, మాజీ ఎంపీటీసీ చేగుండి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు డి రామకృష్ణ ,బి ధర్మారావు, కాకా రమణ, కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# 21వ వార్డులో ఇంటింటికి అయోధ్య అక్షంతలు

**– రామయ్య ఆశీర్వాదం పొందండి...కౌన్సిలర్ సత్యవతి శ్రీరాములు**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్ )–స్థానిక 21వార్డ్ కౌన్సిలర్ సత్యవతి శ్రీరాములు ఆధ్వర్యం లో బుధవారం ఇంటింటికి అయోధ్య అక్షంతలు మేల తాళాలతో వార్డ్ ప్రజలకు అందించారు. వార్డ్ ప్రజలతో కూడిన భక్తులు అయోధ్య అక్షంతలు కలిపి వార్డ్ లో వార్డ్ వీధి వీధి లో పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ సత్యవతి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీర్వాదాన్ని ప్రజలందరూ పొందాలని, అంతే కాకుండా ఈ కొత్త సంవత్సరంలో వార్డు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు దారా రమేష్, పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, వార్డ్ ప్రజాహితులు పిల్లి రాజయ్య, స్వయం సేవక్ జిల్లా సంఘ్ బాధ్యులు రాజేశ్వర రావు,భక్తులు రామానుజ,మహిళలు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీకి ఆహ్వానం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–రాజాపురం గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు శ్రీ చైతన్య విద్యాలయం ప్రిన్సిపల్ వజ్రాల వెంకటకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా పల్లెల్లో సంబరాలు నిర్వహించడం ఆనవాయితీ. సంబరాల్లో భాగంగా మహిళలకు జనవరి 12న మండల స్థాయిలో రాజాపురం గ్రామంలోని శ్రీ చైతన్య విద్యాలయం ఆవరణంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.ఆకర్షణీయంగా అందంగా సంబరాలు ఉట్టిపడే ముగ్గు వేసే మహిళలకు మొదటి బహుమతి సుమారు 5500 రూ విలువచేసే టేబుల్ గ్రైండర్, రెండవ బహుమతి 3500 రూ విలువచేసే మిక్సీ గ్రైండర్, మూడో బహుమతి 1500 రూ విలువగల కుక్కర్, పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేకమైన బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొనదలచిన వారు ఫోన్ నెం 9398801938,9959254231, లను సంప్రదించి ఎంట్రీ రుసుము 100 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలన్నారు.

# చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలే - ఐద్వా

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)–ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ 193 వ జయంతి 17 వ జోన్ ఆధ్వర్యంలో జరిగింది.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సీనియర్ నాయకురాలు ఎం ఝాన్సీ పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెళ్ల లీలావతి,ఐద్వా టౌన్ కార్యదర్శి డిసీత లక్ష్మి మాట్లాడుతూ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు.విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం సావిత్రిబాయి పూలే స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి, మంచి వక్త కులం పితృ స్వమ్యంపై కలం యుద్ధం నడిపిన కవిత్రి. ఇక వయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులను ,దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప వనిత ఆమె తన భర్తకు తోడునీడగా నడవటం మాత్రమే కాక స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజన శీలగ స్ఫూర్తిదాయనిగా ఎదిగిన నాయకురాలు. ఆమె సాగించిన కృషి ముందు కులం ,వర్గం ,లింగ ,వివక్షత వంటి శక్తులన్నీ తలవంచక తప్పదు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టౌన్ కమిటీ సభ్యులు కే రమణ, ఎస్ కే చోటమ్మ, జి నాగలక్ష్మి, ఐద్వా ఆఫీస్ బేరర్ జి రాధా ,కనక శ్రీ ,సిహెచ్ హైమావతి, బేగం ,గుర్రం సత్యవతి , అశ్విత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మారగాని ను సన్మానించిన ఎమ్మెల్యే..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలో ఉన్న శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త, శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాస్ రావును బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు శాలవాతో సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య స్వగ్రామమైన కోయగూడెంలో బుధవారం శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన మహెూత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమ కర్త క్రియ మారగాని శ్రీనివాసరావు ప్రోత్సాహంతో జరగడంతో ఎమ్మెల్యే దంపతులు ఆయన సన్మానించారు.సాయి సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అచల సద్గురు శ్రీ గాజర్ల వీరభద్రం గురూజీ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరభద్రం గురుజిని ఎమ్మెల్యే దంపతులు సాదరంగా ఆహ్వానించి పూజల అనంతరం శాలవాతో సత్కరించి ఆశీర్వచనం తీసుకున్నారు.



# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన రంగా కిరణ్

**–జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన రంగా కిరణ్**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ కేంద్ర మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పట్టు వస్త్రాన్ని బహుకరించారు.ఈసందర్భంగా జిల్లా కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అన్ని హంగులతో,సకల సౌకర్యాలతో ఆహ్లాదకర వాతావరణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయబడిందని వారికి తెలిపినట్లు పేర్కొన్నారు . , జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవము తన చేతులమీదుగా జరగాలని జిల్లా కార్యకర్తలు కోరుకుంటున్నారని కిషన్ రెడ్డి కి రంగాకిరణ్ తెలిపారు . దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారన్నారు . త్వరలో జరగబోయే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**
**-కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్య**






కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్య అన్నారు.బుధవారం చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల లో నిర్వహించిన " సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్,మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు - ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు.మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు.వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు.తమ క్రెడిట్/డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు,సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు.కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు.నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు.ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు.ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళు ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి,సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు,చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098,సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930,పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు.అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని, లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు.ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని,ఆన్లైన్ బెట్టింగ్,గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని డిఎస్పి సూచించారు.ఈ సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఏ.హెచ్.టి.యూ ఇంచార్జ్ వి.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ రమేష్, కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్లు డి చంద్రమోహన్ కే శోభన్ బాబు బి రవీంద్ర రెడ్డి కె రమేష్,సూపరిడేట్ కే. శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, 200మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేను ఎవరిని నియమించలేదు

**-నియామక పత్రాలు ఇవ్వలేదు..**
**- కొందరు సోదరులు చేసుకుంటున్న ప్రచారం అవాస్తవం....**
**కష్టపడి పార్టీలో పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానంపార్టీ కల్పిస్తుంది**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య...**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులుగా కొందరు సోదరులు చెప్పుకుంటున్న వార్తలు నిజం కాదని, అవాస్తవ మని, కాంగ్రెస్ టిపిసిసి ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య తెల్పి పడేశారు.కష్టపడి పార్టి కి పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని అటువంటి వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని మంచి గుర్తింపును కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని తెలియజేశారు.పార్టీ నిర్ణయం మేరకు పదవులు ఇవ్వడం జరుగుతుందని, వారికి వారే పదవులు ఇచ్చారని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని, నేను ఎవరిని నియమించలేదు, నియామక పత్రాలు ఇవ్వలేదని తెలిపారు... పార్టీ పదవులు ఇవ్వకుండా ఇచ్చినట్లుగా ప్రచారం చేసుకుంటే పార్టీ తీసుకోబోయే చర్యలకు వారు బాధ్యులవుతారని హెచ్చరించారు.

## ఘనంగా దేశ తొలిమహిళా ఉపాధ్యాయరాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడకలు



**-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ అన్నారు.బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సాయి,మాలోత్ వీరు నాయక్,అల్లకొండ శరత్,పద్మిని,కమిలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలి- సిపిఐ(ఎం) ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఉన్న అన్ని రకాల సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకుని, గ్రామంలో కార్యకర్తలతో జనరల్ బాడీ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని శాంతినగర్ గ్రామ సమీపంలోని రజబలి నగర్ గిరిజన గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు పోడు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారందరికీ పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆరు గ్యారంటీ హామీలతోపాటు అన్ని రకాల సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టియూసి క్యాలెండర్ ఆవిష్కరణ



బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్ )-మండల పరిధిలోని సారపాక ఐటిసి పిఎస్ పిడి భద్రాచలం పేపర్ బోర్డు కర్మాగారంలో ఐఎన్టియుసి నూతన2024 క్యాలెండర్ ను యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం 2024 లో కూడా కార్మిక సోదరులందరూ భద్రత పాటిస్తూ కంపెనీ ముందుకు సాగాలని మరి ఈ సంవత్సరం మన ఈ కంపెనీ అభివృద్ధి చెంది 8వ ప్లాంట్ ఇక్కడే మన భద్రాచలంలో త్వరగా ప్రారంభించే విధంగా యూనిట్ హెడ్ మహంతి కార్పొరేట్ స్థాయిలో చర్చించాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ గారు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గోనే ధారుగా ఐఎన్టియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొనె రామారావు. యారం పిచ్చిరెడ్డి.ఏఐటీయూసీ నాయకులు సాజిద్. తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ వెంకటేశ్వరరావు. కార్మిక నాయకులు ఎంఆర్ఎస్బి రెడ్డి. వినోద్. షేక్ అబ్దుల్ సలీం. సాయి.ఎంపీసీ రెడ్డి. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా ప్రజాపాలన

**- ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్**
**- క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎం.ఎల్.ఏ డా.మట్టా**







**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

డా.బి.ఆర్ అంబెద్కర్ సాక్షిగా ప్రజాపాలన సాగిస్తామని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ తెలిపారు. పట్టణ పరిధిలోని ద్వారకాపురి కాలనీలో గల ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి, ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయి దయానంద్ దంపతులు సర్వ మత ప్రార్ధనలు జరిపి , రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించిన ఎం.ఎల్.ఏ డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నమస్కరించి ఆమె సీటులో కూర్చున్నారు.ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు ఎం.ఎల్.ఏ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ళ నరసింహారావు, కూసంపూడి నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు,వార్డ్ కౌన్సిలర్లు,గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, బీసీ సంఘ నాయకులు నారాయణవరపు శ్రీనివాసరావు, పాస్టర్ అల్వాల కరుణాకర్, పింగళి సామేలు, పలు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా డా.మట్టా జన్మదిన వేడుకలు

**- 150 కేజీల బారీ కేక్ తో వేడుకలు నిర్వహించిన అభిమానులు**
**-క్యాంప్ ఆఫీస్ నుండి మాదురీ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ పాల్గొన్న మంత్రి తుమ్మల,ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి ,దయానంద్ విజయ్ కుమార్**
**- భారీగా హజరైన అభిమానులు**









**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి ముద్దుబిడ్డ , జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు అభిమానులు. పట్టణ పరిదిలోని మాధురి ఫంక్షన్ హాల్ లో జరిగిన దయానంద్ జన్మదిన వేడుకల సంబురాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయి దయానంద్ హజరైనారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన 150 కేజీల భారీ కేక్ ను దయానంద్ విజయ్ కుమార్ కట్ చేశారు. అనంతరం హజరైన అభిమానులు,నాయకులు,కార్యకర్తలకు స్వీట్ ప్యాకెట్ లు అందజేశారు.దయానంద్ కు పలువురు నాయకులు, అభిమా నులు ,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు జరిగిన భారీ ర్యాలీలో మంత్రి తుమ్మల,ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి, దయానంద్ లు పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు. ఈ వేడుకలలో ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర కార్యదర్శి నరుకుళ్ళ అప్పారావు,నున్నా రామకృష్ణ,వైస్ చైర్మన్ తోట సుజలరాణిగణేష్,వార్డు కౌన్సిలర్లు పద్మజ్యోతి రవీందర్ రెడ్డి ,గ్రాండ్ మౌలాలి, చల్లగుండ్ల నర్సింహారావు,కొల్లపనేని ధనుంజయ్,కమల్ పాషా, టోపీ శ్రీను,కొత్తూరు ప్రభాకర్, నారాయణ వరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజకీయ భవిష్యత్ నిచ్చిన సత్తుపల్లిని మరువను

**-నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటాం**
**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తనకు రాజకీయ భవిష్యత్ ను ఇచ్చిన సత్తుపల్లి గడ్డను ,ప్రజలను మరవని ఘంటా పదంగా తెలిపారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. బుధవారం ఎం.ఎల్.ఏ క్యాంప్ కార్యాలయం ప్రారంబోత్సవానికి ముఖ్య అతిదిగా తుమ్మల హజరయ్యారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలిపారు.అనంతరం మాదురీ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను, నాయకులను కాపాడుకుంటూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నాకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను ఎన్నడూ దిగజార్చలేదన్నారు. రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన సత్తుపల్లి కి ప్రథమ స్థానం ఉంటుందని, సత్తుపల్లి లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ మా కోసం పని చేసిన ప్రతి కార్య కర్తకు అండగా ఉండి, రుణం తీర్చుకుంటామన్నారు, ఈ కార్యక్ర మంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ, చల్లగుండ్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, పసుమర్తి చందర్రావు , బీసీ సం ఘం నాయకులు నారాయణవరపు శ్రీనివా సరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, వార్డు కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, నరుకుళ్ళ అప్పారావు, కాంగ్రెస్ నాయకులు ఏం డి కమల్ పాషా, ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజాపాలనను పకడ్బందీగా నిర్వహించాలి

**-ఖమ్మం ఆర్డీవో జి గణేష్**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రజా పాలన సభలను అధికారులు సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం ఆర్డీవో జి గణేష్ అన్నారు బుధవారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన ప్రజా పాలన సభకు హాజరై పలువురి లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. అదేవి ధంగా డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బానోతు దర్గయ్య ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై పలు దరఖాస్తులను పరిశీలించారు .స్థానిక అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 10 కౌంటర్లను ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది ప్రదమ చికిత్స కిట్లతో అందుబాటులో ఉన్నారు. మొత్తం 1350 దరఖాస్తులు రాగా గురువారం కూడ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన మండల స్పెషల్ ఆఫీసర్ వెంగమాంబ తహసీల్దార్ పున్నమ్ చందర్, ఎంపీడీవో అశోక్, ఎస్సై సాయి కుమార్, జడ్పీటిసి మోదుగు సుదీర్ బాబు. ఆర్ఐ లక్ష్మణ్, సర్పంచ్ భూక్యా సైదా నాయక్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్ రైస్ డెలివరీ త్వరిత గతిన పూర్తి చేయాలి

## –మిల్లర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

సీఎంఆర్ రైస్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, రైస్ మిల్లర్లతో ఖరీఫ్ 2022–23 సీజన్ కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు ఎఫ్.సి.ఐ కి సిఎంఆర్ రైస్ డెలివరీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను చర్చించారు. బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 10 లోపు ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీ పై మిల్లర్లతో మళ్లీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానా ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలో అందుబాటులో ఉన్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎంతమంది ఉన్నది పరిశీలించారు. గ్రామంలో ఎంతమందికి బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నది, ఇంకనూ ప్రయివేటుగా ఎంతమంది మందులు వాడుతున్నది అడిగారు. బి.పి., షుగర్ లకు మంచి మందులు పూర్తి ఉచితంగా అందజేస్తామని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పల్లె దవాఖానలో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పల్లె దవాఖానాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న ప్రజాపాలన సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం తల్లాడ మండల కేంద్రం నారాయణపురం, విఎం బంజర పెనుబల్లి మండలం, కల్లూరు మండలం కల్లూరు గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మున్సిపాలిటీ13 వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల పరిష్కరించే దిశగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 407 గ్రామ పంచాయతీలు,60 వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 1 లక్షా 99 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను పూర్తి ఉచితంగా, ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు, దరఖాస్తుదారులు తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలో అందించాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరిస్తే సరిపోతుందని ఏ ఇతర ధృవీకరణ పత్రాల అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, అట్టి రశీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు సమర్పించాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ధి కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు, ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, డిఆర్డీవో విద్యాచందన, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎంపిడివో లు శ్రీదేవి, రవికుమార్, పెనుబల్లి తహసీల్దార్ ప్రతాప్, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు అంశాలపై అవగాహన కల్పించాలి

## – జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు దారులు సమర్పించే అంశాలపట్ల పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గ్రామ సభల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి నిర్వహిస్తున్న ప్రజాపాలన సభను కలెక్టర్ తణిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన సభల్లో ప్రజలు అందిస్తున్న దరఖాస్తులు పరిశీలించి కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఏ పథక లబ్ధి కావాలో అది పూరించేలా తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తును రిజిస్ట్రరులో నమోదు చేయాలన్నారు. గ్రామ సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్రమపద్ధతిలో దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తుదారుల సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి, జిల్లా యువజన సర్వీసులు, క్రీడాభివృద్ధి అధికారి సునిల్ రెడ్డి, సత్తుపల్లి తహశీల్దారు యోగీశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## –తెలిపిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, ప్రియాంక ఆల లతో కలిసి, బుధవారం దమ్మపేట మండల లోని గండుగులపల్లి గ్రామంలో రూ. 245 కోట్లతో నిర్మాణంలో ఉన్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ పనులు పరిశీలించి, సీతారామా ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అభయ హస్తం కౌంటర్లు పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



లబ్ధిదారులను కలిసి వివరాలు అధికారులు చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల వద్దనుండి దరఖాస్తు స్వయంగా స్వీకరించి దరఖాస్తు నింపే విధానాన్ని వివరించారు. దరఖాస్తు దారులు దరఖాస్తు ఫారం తీసుకున్న విధానాన్ని, జెరాక్స్ సెంటర్లో జిరాక్స్ కు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారా అని ఆరా తీశారు. రేషన్ కార్డు లేని లబ్ధిదారులు, ఇతర సమస్యలు తెల్ల కాగితంపై రాసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తాసిల్దార్ గంటా ప్రతాప్, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, సర్పంచ్ భూక్యా పంతులి, ఉప సర్పంచ్ వంగ విజయ కుమారి, ఎంపీటీసీ వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్,ఎస్సై జి. సూరజ్, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. ప్రజా పాలన ఆరు గ్యారెంటీ ల దరఖాస్తు స్వీకరణ ఏడవ రోజు కొనసాగింది. పెనుబల్లి మండలంలో మూడవ తేదీ వీఎం బంజర్, లింగగూడెం, తెలగారం, కేయం బంజర్ గ్రామాలలో అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులను లబ్ధిదారుల నుండి అధికారులు స్వీకరించారు. వీఎం బంజర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి దరఖాస్తు దారులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులకు సౌకర్యంగా అన్ని ఏర్పాట్లు చేశారు.



కలెక్టర్ గౌతమ్ వియ్యం బంజర్ ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఐ.ఆర్.సి.ఎస్. సమావేశం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 3 ఖమ్మం నగరం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఐఆర్ సి ఎస్ ఖమ్మం ఆధ్వర్యంలో వి.డి.ఓస్. కార్యాలయం నందు ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సంస్థ చైర్మన్ వెలిగేటి చంద్ర మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి, మేనేజింగ్ కమిటీ రాష్ట్ర ప్రతినిధి సాధినేని జనార్ధనరావు, సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి. సూర్య ప్రకాశరావు, కోశాధికారి గోవర్ధన్, సంస్థ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, అనాశి రాధాకృష్ణ, రిటైర్డ్ డి.ఎస్.పి. నరసయ్య, తాతా రాఘవయ్య, కుటుంబరావు, శ్రీహరి, అశోషియేట్ ప్రొఫెసర్. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసరావు, జెల్లా లక్ష్మీనారాయణ, బి. సత్యనారాయణ, వై. నారాయణరావు, జెల్లా వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు కూసుమంచి మండల గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఈ నెల జనవరి 8వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని తీర్మానించడం జరిగింది

# నాచారం దేవాలయంలో తుమ్మల యుగంధర్ పూజలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ బుధవారం మండల పరిధిలోని నాచారం శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరభద్ర స్వామి దేవాలయం, పద్మావతి అమ్మవారి ఆలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేశారు. దేవాలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయ విశిష్టతను అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను మండల కాంగ్రెస్ నాయకులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం తుమ్మల యుగంధర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసచార్యులు, సత్యనారాయణ చార్యులు, తిరుమలసత్యనారాయణ చార్యులు, నాయకులు మేడ ధర్మారావు, తోటరాధా కృష్ణ వక్కంతుల నాగార్జున,తోట ప్రసాద్, తాళ్లూరి నరసింహారావు, వక్కంతుల సాగర్, బానోత్ రామారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ గ్రామాల్లో ప్రజాపాలనకు పోటెత్తిన ప్రజలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం కు విశేష స్పందన లభిస్తుంది. బుధవారం బోదులబండ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలివ చ్చి దరఖాస్తులు అందించారు. జనం తో కిక్కిరిసింది. మండల స్పెషల్ ఆఫీసర్ రమణ ప్రజా పాలన సభలను పర్యవేక్షించారు. ధరఖాస్తులు అందించేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రావటంతో గ్రామ సభ జాతర గా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆరుణబాయి. ఎంపీడీఓ కె.జమలారెడ్డి పాల్గొన్నారు.

# అభయ హస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయ హస్తం, ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు సర్దార్ బాబు కోరారు. బుధవారం మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ గ్రామపంచాయతీ గ్రామంలో ఇంటింటికి తిరిగి అభయహస్తం దరఖాస్తు పత్రాలను అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తు ఫారాలను ప్రజలు కొనుగోలు చేయవద్దని ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. దరఖాస్తుకు కావలసిన జిరాక్స్ లను తమ వద్ద ఉంచుకొని గ్రామసభ రోజున అధికారులకు అందజేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# చిలుకూరులో ప్రజాపాలన కు దరఖాస్తుల వెల్లువ

### గ్రామ సర్పంచ్ నిడమానూరి సంధ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ



మధిర :సూర్య( మేజర్ న్యూస్)మధిర మండలంలోని చిలుకూరు గ్రామంలో బుధవారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభ గ్రామసర్పంచ్ నిడమానూరు సంధ్య అధ్యక్షతన నిర్వహించగా గ్రామస్తుల నుండి ప్రజా పాలన దరఖాస్తులను సర్పంచ్ ఆధ్వర్యంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ దరఖాస్తులు నింపి అధికారులకు అందచేయాలని తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు వర్తింపజేస్తారని తెలియజేశారు. అలాగే పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా ఎటువంటి వివక్షత లేకుండా పథకాలు అమలలో పారదర్శకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ మధిర ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పోలీస్ మరియు వైద్య సిబ్బంది ఉపసర్పంచ్ బండారు సత్యవతి అంగన్వాడి ఆశా కార్యకర్తలు గ్రామ దీపికలు మరియు కాంగ్రెస్ ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు



# వియం బంజర్ లో మట్టా జన్మదిన వేడుకలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వియ్యం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకును కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగా దామోదర్ రావు, వంగ రాంబాబు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, బానోతు కృష్ణ, తేజవత్ హరి, భుఖ్య పుల్లయ్య, వేముల మధు, తదితరులు పాల్గొన్నారు. అలాగే వియం బంజర్ అంబేత్కర్ విగ్రహం వద్ద జిల్లా బిసి సంఘం ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్కూల్ చిన్నారులతో కలిసి కేకును కత్తిరించి జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్, ఎస్కే ముస్తఫా, నాని, గోపరాజు, షేక్ యాకుబ్ పాషా, ఆటో యూనియన్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం లో లక్ష తులసి అర్చన వైభవం



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా కోదండ రామస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ప్రయుక్త శతసహస్య లక్ష తులసీదళార్చన వైభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సర మార్గశిర బహుళ దివ్య సప్తమి బుధవారం 9 గంటలకు వైరా పట్టణ సంరక్షణ మరియు భక్తుల శ్రేయస్సు కొరకు ఆలయంలో వేంచేసి ఉన్న స్వామివారి దివ్యమూర్తులకు నవ కలిసపనం మరియు విశేష పుణ్యపద శత సహస్ర లక్ష తులసి పూజను అత్యంత వైభవంగా నిర్వహించామని ఆలయ అర్చకులు ఆరుట్ల సతీష్ కుమార్ చార్యులు తెలిపారు ఒకరోజు ముందు నుండే లక్షార్చిన తులసీ దళాలను మహిళా భక్తులు శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ భక్తిపారవశంతో ఏర్పాట్లు చేశారు కనుల పండుగగా కోదండ రామునికి లక్ష తులసి అర్చన వైభవం ఘనంగా నిర్వహించారు హనుమాన్ భక్తులు శ్రీరామ భక్త మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భజనలు చేస్తూ 108 సార్లు హనుమాన్ చాలీసా జపిస్తూ శ్రీరామ జయ రామ జయజయ రామ అంటూ శ్రీరామ సంకీర్తన చేస్తూ అర్చకులు అందించిన అక్షంతలను స్వీకరించారు అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ చైర్మన్ మిట్టపల్లిసత్యం బాబు రాజ్యలక్ష్మి దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణెమ్మ దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతులు ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత మిట్టపల్లి మహాలక్ష్మి వజినేపల్లి సునీత. నాళ్ళ నాగమల్లేశ్వరి రంగా వాసవి కొదుమూరి భాగ్యలక్ష్మి కొప్పురావు ఝాన్సీ రంగా సుశీల మిట్టపల్లి అనురాధ శ్రీరామ భక్త మహిళ బృందం పాల్గొన్నారు.



## నివాళులు అర్పిస్తున్న ముదిగొండ ఎస్సై గణేష్, ముదిగొండ ప్రెస్ క్లబ్ మెంబర్స్



### రాయబారపు గోపయ్య మృతి

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-ముదిగొండ మండల పరిధిలోని పమ్మి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన రాయబారపు గోపయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుమారుడు రాయబారపు నాగబాబుని ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు.కుటుంబ సభ్యులను సందర్శించి సంతాప సానుభూతిని తెలియజేసిన వారిలో ముదిగొండ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కందిమల్ల వీరస్వామి, ఆవుల రామారావు, డి లక్ష్మణ్, సతీష్,నూకల వెంకటరమణ, జి నరేష్, కృష్ణ కాంత్, క్రాంతి, రాయబారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అందరికి న్యాయం చేస్తాం..రాందాస్ నాయక్

## ఆర్హత ఉన్న వారికి ఆరు గ్యారంటీ లు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికి న్యాయం చేకూరేలా ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వైరా ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్ అన్నారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో సింగరాయుపాలెం ,గుండ్రతిమడుగు, అమ్మపాలెం, రాజ్యతండా గ్రామాలలో అభయహస్తం ఆరు గ్యారంటీల కు సంబంధించిన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కె.మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించినారు.సింగరాయుపాలెం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎల్ రాందాస్ నాయకు హాజరై మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి అనుకూలమైన వారికి మాత్రమే వచ్చే విధంగా పనిచేశారని ఇప్పుడు అలాంటి పరిస్థితులు ఉండవని ప్రజాపాలన కార్యక్రమం ఆర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందుతాయని ఇప్పటికే ఆరు గ్యారంటీలలో రెండు పథకాలు మహిళలకు ఉచిత ప్రయాణం,వైద్య కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10లక్షలు వినియోగించుకునే విధంగా అమలుచేసమని తెలిపారు.అడవుడి చేయకుండా దరఖాస్తు ఫారాలను జాగ్రత్తగా పూరించే విధంగా చూడాలని వాటికి అధికారులు బాధ్యతగా రసీదులను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ వి.అప్పారావు,మార్కుపెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా.రాజశేఖర్,ఎంపిపి గోసు.మధు,ఆత్మకమిటి మాజీ చైర్మన్ కోసూరి.శ్రీను,సర్పంచులు దొడ్డపునేని.జ్యోతి,చిలుకూరి. నాగేంద్రమ్మ,మూడ్.సురేష్, ఎంపీటీసీ సభ్యులు అనుమోలు. కృష్ణార్జున్ రావు,బాణోత్.అనూష,ఉపసర్పంచ్ కోసూరి. భద్రమ్మ ,అధికారులు,స్థానిక నాయకులు గాలిబ్ పాషా,ఎస్కె.మస్తాన్,సిద్దు ట్రస్ట్ చైర్మన్ మూడ్.సిద్దు ,గుణగంటి.లక్ష్మీ నారాయణ, దారగాని. రాములు, కృష్ణ, పోట్లపల్లి. హస్సేన్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు ,నాగసైదులు, గాలిబ్,వెంకన్న, శ్రీను,హరి,బాబు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వియ్యం బంజర్ ఆర్కే ఫంక్షన్ హాల్ లో వివింబంజర్ ఎంపీటీసీ వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ వంగా విజయ కుమారి కేకును కత్తిరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మట్ట దయానంద్ విజయకుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, సూర్యదేవర రవికుమార్, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, గూడూరు మాధవరెడ్డి, అలుగోసు చిన్న స్వామి, కీసర శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, షేక్ కరిముల్లా, మాలోతు రాధాకృష్ణ,ఈడ కమలాకర్ రావు, బాపిరెడ్డి, పంది వెంకటేశ్వరరావు, వంగా దామోదర్, కాకా వెంకటేశ్వర్లు, దొంతు మాధవరావు, కావిటి శ్రీను, పసుమర్తి విశ్వనాథం, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగ వెంకటేశ్వర్లు, కావిటి సత్యనారాయణ, గోదా చెన్నారావు, వేముల కృష్ణయ్య, శీలం వెంకటేష్ రెడ్డి, గద్దె శ్రీను, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైరా టియస్ డబ్ల్యూ.ఆర్.లో జన్యసైంటిఫిక్ రంగోలిసైన్స్ ఫెయిర్ కార్యక్రమం.







వైరాసూర్యమేజర్ న్యూస్:: స్కూల్ లో బుధవారము జన్య ఫౌండేషన్ వారు నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోలి మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం లో విద్యార్థులుచాలా ఉత్సాహంగాపాల్గొన్నారు.జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ (జేయల్ ఐబీ) కార్యక్రమంలో భాగంగా జన్య ఫౌండేషన్ - బ్రిస్టల్ ఆధ్వర్యంలో సమకూర్చిన బోధనా మరియు అబ్యాసన పరికారముల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్ మరియు గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించడం జరిగింది.దీనివలన విద్యార్థులలో పటాలలోని భాగాలు వాటి నిర్మాణం గురించి ఎక్కువ కాలము గుర్తుంచుకోగలరు మరియు ఈ ప్రదర్శనకు చేసిన కృషి వలన వారిలో సృజనాత్మకత, పట చిత్రీకరణ నైపుణ్యం, పటాలలోని భాగాలు గుర్తించటం, గుర్తించిన విషయాలను జ్ఞప్తికి ఉంచుకోవడం మొదలగు విషయాలను విద్యార్థులు సులభంగా అవగాహన చేసుకోగలరని, తద్వారా పఠనా సామర్థ్యం వారిలో పెరుగుతుందని అంతేకాకుండా సైన్స్ మరియు గణితం అంశాలను ఆడుతూ పాడుతూ ఎటువంటి ఒత్తిడి లేకుండా రివిజన్ చేసుకోవడమనేది అప్రయత్నంగానే జరుగుతోందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేవిరత్నమాల తెలిపారు. మరియు ఇలాంటి వినూత్న కార్యక్రమం నిర్వహించి విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించినందుకు జన్య ఫౌండేషన్ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకే.వి.రత్నమాల , మరియు బోధనా సిబ్బంది జన్య సభ్యులు శివ కుమార్ , జానీ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజా పాలన దరఖాస్తులు అందుబాటులోనే ఉన్నాయి- ఎంపీడీవో చంద్రశేఖర్



పినపాక సూర్య (మేజర్ న్యూస్)-ప్రజా పాలన దరఖాస్తులను ఎవరు జిరాక్స్ సెంటర్ల వద్ద కొనవద్దని, అన్ని కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్,ఎంపీఓ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం పినపాక మండలం సీతంపేట లో గ్రామపంచాయతీలో సర్పంచ్ శివ శంకర్, పొట్లపల్లి గ్రామంలో తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్, సర్పంచ్ కల్యాణి, దుగినేపల్లి లో అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సింగిరెడ్డిపల్లి లో ఎంపీఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. సీతంపేటలో గ్రామ సభకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి , ముందుగా స్థానిక సెక్రటరీ అశోక్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. దరఖాస్తు నింపడంలో సైతం హెల్ప్ లైన్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైస్ ఎంపీపీ కందిసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో అన్ని నింపి, రసీదు సైతం తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తు తో పాటు నూతన రేషన్ కార్డులకు సైతం దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తులపై పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో రెవిన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఏఈ కావ్య, విద్యుత్ సబ్ ఇన్స్పెక్టర్ వీరారెడ్డి, ఏపీవో జ్యోతి,ఉప సర్పంచ్ కొండేరు నాగభూషణం , సెక్రటరీలు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మెడికల్ సిబ్బంది, విద్యుత్ అధికారులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయండి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని పోడు భూములకు పట్టాలు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే పోడు పట్టాలు పంపిణీ చేయాలని రైతులతో వెళ్లిన బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కీ నేని. సురేందర్ రావు బుధవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తాతల కాలం నుండిపోడుసాగుచేసుకు నిజీవనంకొనసాగిస్తున్నామని, నేటికీ పట్టాలు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో ప్రాజెక్టు అధికారి పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపుడి సత్యనారాయణ ,నాగేంద్ర ,టేకులపల్లి మండలం పోడు రైతులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు స్వగ్రామమైన కోయగూడెం లో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులు బుధవారము శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. శంకుస్థాపనకు అర్చకులు వెల్లటూరి ప్రసాద చారీ విశ్వధర్మ క్షేత్ర వ్యవస్థాపకులచే పూజ అభిషేకం, హెూమం నిర్వహించినట్లు వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోరం ఉమ సురేందర్, అనపురెడ్డి పల్లి శివాలయం ధర్మ కర్త మారగాని శ్రీనివాస్ రావు, సద్గురు ఫౌండేషన్ డి అర్ గాజర్ల వీరభద్రం , ఇల్లందు హరిహర క్షేత్రం మాజీ చైర్మన్ కొప్పు రావూరి భాస్కర్ రావు, ఎంపీటీసీలు జాల సంధ్య మురళి, పెరుగు సత్యనారాయణ, గ్రామ పెద్దలు జాల సురేష్, పెరుగు వెంకన్న, గంగారపు కోటయ్య, శ్రీను, లాలయ్య, బైకని వెంకన్న, పొంగల సత్య నారాయణ, మల్లయ్య, సూర్యపల్లి బోస్, కోరం సుభాష్ చంద్ర బోస్, మలీజ్ శివ, మనోజ్, నాయకులు, ఇస్లావత్ రెడ్యానాయక్, బోడ మంగీలాల్ నాయక్, సంజయ్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభను పరిశీలించిన ఎమ్మెల్యే



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- ప్రజాపాలన అభయహస్తం 6 ఆరు గ్యారెంటీల గ్రామసభలు జరుగుతున్న క్రమంలో దుమ్మగూడెం మండలం గౌరారం లో నిర్వహించిన గ్రామసభలను బుధవారం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. , దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అన్నే సత్యాలు, తో కలసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు! ప్రజలకు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయా?లేవా? అధికారులను అడిగి తెలుసుకున్నారు.. ప్రజలకు త్రాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం అధికారులు స్వీకరించాలని సూచించ్చారు... ప్రజాపాలన సభల్లో అధికారులకు ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా తిరిగి రసీదు ఇవ్వాలని అన్నారు.దరఖాస్తుల స్వీకరణ జనవరి 6 వరకు ఉంటుందని ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటలు 6 గంటల వరకు నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు తమ దరఖాస్తుల అందజేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, సర్పంచ్ సోది జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే గారి 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో వెనుకబడ్డ జాతులలో వెలుగునివ్వడానికి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి అహర్నిశలు శ్రమించారని,బాలికలకు విద్య ప్రాముఖ్యతను గుర్తించి జ్యోతిరావు పూలే స్థాపించిన మొదటి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరి ఎంతోమంది బాలబాలికలను విద్యావంతులను చేసిన గొప్ప విద్యా ప్రదాత సావిత్రి అని,చిన్నతనంలో ఎన్నో అవమానాలు అవహేళనలు భరించి నేటి సమాజంలో గొప్ప త్యాగమూర్తిగా కీర్తించబడినారని అన్నారు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్న త్యాగమూర్తులు ఈ సమాజంలో కొందరే ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియమ్మ, నర్సమ్మ, పద్మావతి, ధనలక్ష్మి, సురేష్ బాబు, సీతామహాలక్ష్మి, విష్ణు ప్రియ, రవీందర్, వీరన్న, లక్ష్మీనారాయణ ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మేళతాళాలతో వైభవంగా అయోధ్య అక్షింతల పంపిణీ



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- శ్రీరామ జన్మభూమి అయోధ్య మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య నుండి గ్రామ గ్రామానికి అందిన అక్షింతలను బుధవారం సాయంత్రం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ప్రశాంత్ నగర్ లో రాధాకృష్ణ కోలాట బృందం ఆధ్వర్యంలో మేళతాళాలతో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.కోలాట బృంద అధ్యక్షురాలు మారబోయిన పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.కోలాట బృంద సభ్యులతో పాటు విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని జైశ్రీరామ్ నినాదాలతో మేళతాళాలతో ఇంటింటా తిరుగుతూ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్ ,జిల్లా ఉపాధ్యక్షులు ధారా రమేష్, మారబోయిన శ్రీనివాసరావు, కోలాట బృంద సభ్యులు బాపట్ల ప్రభావతి , లలిత, అనిత,ప్రమీల ,సరిత, అశ్విని ,జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ముందు అందరినీ సమానంగా చూడాలి-ఎమ్మెల్యే పాయం

పినపాక సూర్య (మేజర్ న్యూస్)-చట్టముందు అందరినీ సమానంగా చూడాలని, పార్టీలకతీతంగా పోలీసు వ్యవస్థ పని చేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మణుగూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను ఈ బయ్యారం సీఐ శివప్రసాద్, ఎస్సై నాగుల్ మీరా ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. పినపాక లా లాండ్ ఆర్డర్ గురించి సమస్యల గురించి ఎమ్మెల్యే వారిని అడిగి తెలుసుకున్నారు. ధనిక పేద రాజకీయ వ్యత్యాసం చూడకుండా న్యాయం కోసం వచ్చే ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. దోషుల విషయంలో రాజకీయ జోక్యం ఉండదని చెప్పారు.



## మహిళలు విద్యావంతులు కావాలని తెలిపిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే



– బిఎస్పి అధ్యక్షులు బాదావత్ ప్రతాప్.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - 200 యేళ్ళ పూర్వం కరుడుగట్టిన చాందసవాదుల నిర్బంధాల మధ్య మహిళలకు చదువు అవసరమని విద్యావంతులు కావాలని పాఠశాలలు నెలకొల్పిన మొదటి ఆదర్శ మహిళ సావిత్రి పూలే బాయ్ అని ఇల్లందు నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ అన్నారు. బుధవారం ఇల్లందు పట్టణం సుభాష్‌నగర్‌లోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో సావిత్రి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి బిఎస్పి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిని సావిత్రి బాయి పూలే అని అన్నారు. దేశంలో మహిళలకు చదువుకోవడానికి పునాది వేసిన గొప్ప నాయకురాలు పేద వర్గాల మహిళలకు పిల్లలకు పాఠశాలలు కట్టి విద్యను నేర్పిన గొప్ప విద్యాదాత అని ఆమెను కొనియాడారు. ఇంతటి గొప్ప ఆదర్శ మహిళ చరిత్రను ప్రభుత్వము ప్రచారం చేయకుండా చేతులు దులుపుకుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సావిత్రి పూలే భాయ్ జీవిత చరిత్రను నలుగురికి తెలిసే విధంగా కార్యక్రమలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజన రాజ్యంలో ఇలాంటి గొప్ప నాయకురాలి జీవిత చరిత్రను 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తెలిసేటట్టు చేస్తామన్నారు. ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్, నియోజకవర్గ సీనియర్ నాయకులు రాయల శ్రీను, పప్పుల గోపీనాథ్, లేతకుల కాంతారావు, చిప్పలపల్లి శ్రీనివాస్, రాహుల్, రాంప్రసాద్, లోకేష్, వినోద్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కు హాజరుకానున్న ఎమ్మెల్యే జారే

**– సంక్షేమ ఫదకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్**



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీలో గురువారం నుండి 4,5,6 తేదీలలో 3 రోజుల పాటు ప్రజాపాలన కొనసాగుతుందని జగన్నాధపురం రైతువేదిక వద్ద నర్సాపురం పాఠశాల లో, రాజాపురం అంగన్ వాడీ కేంద్రంలో ప్రజాపాలన ధరఖాస్తులు తీసుకుంటారని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ తెలిపారు.జగన్నాధపురం రైతు వేదిక వద్ద ఏర్పట్లు పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మండలం లో 1329 కుటుంబాలు కలిగి పెద్ద పంచాయతీ అయిన జగన్నాధపురం లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు చోట్ల దరఖాస్తు లు తీసుకునేందుకు అధికారులు 10 స్టాల్స్ ఏర్పాటు చేసారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలు సోషల్ మీడియా లో వస్తున్న పుకార్ల లతో అపోహ చెందవద్దని కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు ఆదార్ కార్డ్ లో మార్పులు ప్రజాపాలన దరఖాస్తు కు అవసరం లేదని కొత్త రేషన్ కార్డు కొరకు ధరఖాస్తు అందుబాటులో ఉందని అన్నారు. కావున తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోతున్న 5 గ్యారెంటీల కొరకు ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి, మహాలక్ష్మి,చేయూత పించను , రైతు భరోసా పధకాల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలి అన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన బిజెపి రాష్ట్ర నేత కుంజా ధర్మారావు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణంలో అయ్యప్ప కాలనీ, తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న 6 గ్యారంటీల ప్రజా పాలన గ్రామసభలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కుంజ ధర్మారావు బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. దరఖాస్తులు సమర్పించుకోవడానికి వస్తున్న ప్రజల సౌలభ్యం కోసం మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్ కూర్చోడానికి కుర్చీలు సక్రమంగా ఏర్పాటు చేశారా? లేదా పరిశీలించారు. తెల్లరేషన్ కార్డు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ దరఖాస్తుతో పాటు ప్రజలు గ్రామసభల్లోఅధికారులకు అందజేస్తే సరిపోతుందని తెలిపారు. దరఖాస్తులు సమర్పించుకున్న లబ్ధిదారులకు అధికారులు దరఖాస్తు ముట్టినట్టుగా లబ్ధిదారునికి తిరుగు రసీదు అధికారులు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు దరఖాస్తు పెట్టినా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు కొంతమందికి మాత్రమే అందినట్లు తెలిపారు. అద్దెకు ఉన్నవారికి స్వంత ఇంటిస్థలం కల కూడ నెరవేరలేదని, అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలాగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - టేకులపల్లి మండలంలోని పలు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు పలు ఉపాధ్యాయులు తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగరేణి సిఅండ్ ఎండిగా భాద్యతలు చేపట్టిన బలరాం



**– శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం (ఐఆర్‌ఎస్) కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైద్రాబాదులోని సింగరేణి భవన్లో బలరాంకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక ద్రుష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.

## కొత్త పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఏఎస్పి పరితోష్ పంకజ్



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాలమేరకు భద్రాచలం పట్టణ నూతన భవనాన్ని దాదాపు రూ.2.5 కోట్ల కేంద్ర నిధులతో నిర్మింస్తున్నామని, దాదాపు ఏడాది కాలంలోపే ఈ భవనం నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ నాగరాజురెడ్డి, ఎస్‌ఐలు మధుప్రసాద్, పీవీఎన్.రావు, విజయలక్ష్మి, పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డీఈ రాందాస్, గుత్తేదారు మాలకొండయ్య, పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తు వివరాలు



సుజాతనగర్ సూర్యా(మేజర్ న్యూస్)-ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సర్వారం, మరియు సింగభూపాలెం గ్రామపంచాయతీలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడమైనది. సుజాతనగర్ గ్రామపంచాయతీలో మొత్తం1439, సర్వారం గ్రామపంచాయతీలో 1038, సింగభూపాలెం గ్రామపంచాయతీలో 646 దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ మరియు మండల ప్రత్యేక అధికారి త్రినాథ్ బాబు తాహసిల్దార్,ఎంపీడీవో మరియు ఏఈపిఆర్,టీం లీడర్లు మరియు వారి టీం సభ్యులు సుజాతనగర్, సర్వారం, సింగభూపాలెం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎలమందల వాసు కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు మునిసిపల్ 5వ వార్డు కౌన్సిలర్‌ఎలమందల వాసు వీణ కుమార్తె నిశ్చితార్థానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు బుధవారం హాజరై కాబోయే నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రముఖ కూరగాయల వ్యాపారి జానీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కావేటి కొమరయ్య, పులిగళ్ల మాధవరావు, భాస శ్రీనివాస్ కౌన్సిలర్లు వార రవి, అంకపాక నవీన్, కటకం పద్మావతి, తోట లలిత శారద, కొడకంచి పద్మ, సిలువేరు అనిత, పాబోలు స్వాతి,తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

**- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు.. సంక్షేమం విస్తరణ**
**- తన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**
**- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ ఎండీగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సింగరేణిభవన్‌లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరామ్ తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

**– బలరామ్‌కు అభినందనల వెల్లువ...**

బుధవారం సింగరేణిభవన్‌లో ఛైర్మన్ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్‌కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్) పవిత్రన్‌కుమార్, ఐఆర్ఎస్, ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్ కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ (కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలియజేశారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

## – మాజీ కౌన్సిలర్ గోబ్రియా నాయక్

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని చిట్టిరామవరం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు రైతులతో కలిసి మాజీ కౌన్సిలర్ గోబ్రియా నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన జేఏసీ నాయకులు పూర్ణచందర్ మాట్లాడారు. చిట్టిరామవరం తండా కొత్తగూడెం – సుజాతనగర్ – చుంచుపల్లి 3 మండలాల పరిధిలో వ్యవసాయ భూములు కలిగి ఉన్నారని అన్నారు. 1200ల ఎకరాలకు పైగా భూములను సాగు చేస్తూ వందేళ్లకు పైగా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. 3 మండలాలకు కేంద్రంగా ఉన్న చిట్టిరామవరం రైతులు సాగు చేసుకున్న పంటలను మాత్రం రవాణా చేసుకోవడానికి రోడ్డు సౌకర్యం లేదని అన్నారు. వెంటనే పంట రవాణా కోసం రోడ్డు ఏర్పాటు చేయాలని, గ్రామ నక్ష ప్రకారం ఎడ్లబండ్ల దారులను పునరుద్ధరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన చిట్టిరామవరం వ్యవసాయ కూలీలలు 12000/- రూపాయల రైతు భరోసా పథకం అమలు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు 100 రోజుల పని కల్పించి జాబ్ కార్డులు మంజూరు చేయాలని అధికారులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, వస్యా, సాంగు, భీముడు, దశ్ర, వీరు, సూక్యా తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన అమలుతో ప్రభుత్వపాలన జనరంజక అభయ హస్తం కావాలి

## – 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ద్వారా పథకాల మంజూరు అమలుతో ప్రజాపాలన జన రంజకం అభయ హస్తం కావాలని 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. బుధవారం 11వ వార్డులో జరిగిన ప్రజా పాలన గ్రామసభ లో భాగంగా అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా జరిగిన సమావేశంలో కౌన్సిలర్ గారు మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు పారదర్శకంగా పరిశీలన చేసి, నిజమైన లబ్ధిదారులకు పథకాలను మంజూరు చేసినప్పుడు ప్రభుత్వ పాలన జనరంజకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం టీం లీడర్ ఆర్ ఐ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు జవాబుదారుతనంగా దరఖాస్తు నెంబరు కేటాయించి, రసీదు ఇవ్వటం జరుగుతుందని, ప్రజలందరూ దరఖాస్తుల సమయంలో అధికారులకు సహకరించి ప్రజా పాలన ద్వారా నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్ జి.కృష్ణ, సుజిత, బిల్ కలెక్టర్స్ శేషకుమార్, రాజేశ్వరరావు, ఇస్లావత్ మౌలాల్, కుమార్, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, తులసి, రజిత, ఆర్పీలు కావేరి, జానకి, మున్సిపల్ వర్కర్స్ ప్రభుదాస్, లాలు, ఓదెలు, పద్మ కౌసల్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్ భవాని, పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే అంబేద్కర్ సామాజికసేన కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేల సంవత్సరాలు విద్యకు దూరమైన మహిళలకు బహుజనులకు ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడి విద్యను అందించాలని 1848 లో పూణే దగ్గర్లో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి భారతదేశ స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనలో ఈనాటి విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి సమాజ మార్పులు భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కత్తి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, బిసి నాయకులు ముసలయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపూరి శివ బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కుచర్ల రాణి లక్ష్మి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి

## – బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా, మహిళలకు విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమనే చాటిచెప్పిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిభాయి పూలే అని తెలంగాణా బహుజన ఐక్య వేదిక అధ్యక్షుడు శ్రీపాద సత్యనారాయణ అన్నారు. బుధవారం పాల్వంచ ఐక్య వేదిక కార్యాలయంలో ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అంటరాని, దళిత, నిమ్న కులాల అభివృద్ధికి ఉపాధ్యాయురాలి అవతారమెత్తి, ఎన్ని ఆటంకాలు వచ్చినా మహిళలకు ప్రత్యేక పాఠశాలలను నడిపి స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ధీర వనిత అని కొనియాడారు. ఆమే పుట్టిన రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం సభ్యులు శనగ రామచందర్ రావు, కిరణ్, రామారావు, శివ, గణేష్, లోకేష్, నరేంద్ర, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# పెయింటింగ్ యూనియన్ ఎన్నికలు

## – గెలుపొందిన రాజూరి దిలీప్‌కుమార్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – పెయింటింగ్ యూనియన్ ఎన్నికలను పట్టణ పరిధిలోని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గాజుల రామచందర్, బండ్ల కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పెయింటింగ్ యూనియన్‌లో 325 మంది పెయింటింగ్ కార్మికులు ఉండగా అందులో నలుగురు పెయింటింగ్ కార్మికులు ఈ ఎన్నికలలో నామినేషన్ వేయడం జరిగినది. ఈ ఎన్నిక ల్లో 211 మంది పెయింటింగ్ కార్మికులు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పెయింటింగ్ యూనియన్ ఎన్నికల్లో రాజూరి దిలీప్‌కుమార్ అనే పెయింటింగ్ కార్మికుడు 8 ఓట్ల తేడాతో ప్రత్యర్థులపై గెలుపొందడం జరిగినది. ఈ ఎన్నికల కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అయినా గాజుల రామచందర్, బండ్ల కృష్ణ ,నరసాపురం నాగేందర్, పరిమళ నరసయ్య, వేమూరి నరసయ్య, సందెల దుర్గారావు, ఎండీ.యాకూబ్, దాసరి శీను రుద్రయ్య, చిట్టిబాబు, రాజు ఉపేందర్ పాల్గొన్నరు.

# వేసంగి పంటలను ఆదుకోవటానికి రైతుబంధును వెంటనే విడుదల చేయాలి




**– తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో రబీ సీజన్ మొదలైనప్పటికీ రైతాంగానికి భరోసా కల్పించడానికి ప్రభుత్వం రైతుబంధు నిధులను విడుదల చేయకపోవడం సరైనది కాదని తక్షణం రైతుబంధు నిధులను విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మంచి కట్టిభవన్లో జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ముందుకు కదలాలన్నారు. ముఖ్యంగా రైతాంగానికి ఇచ్చిన హామీల్లో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయలు సహాయం అందిస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా రబీ సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటికీ కేవలం ఎకరం లోపు రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చారని మిగిలిన రైతాంగానికి రైతుబంధు అందలేదన్నారు. గతంలో మాదిరిగానే రైతుబంధు అందరికీ అందజేయాలని అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం కౌలు రైతులకి రైతుబంధుని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం కొద్దిమందికి రుణమాఫీ చేసినప్పటికీ ఎక్కువమంది రైతాంగం రుణమాఫీ కాలేదని మొత్తం రైతాంగానికి 2 లక్షల రుణాలన్నీ మాఫీ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దాన్యం పొగాకు వేరుశనగ పంటలకు బాగా నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పత్తి మిర్చి పంటలకు వర్షాల వలన కొత్త వైరస్ వచ్చి పంటలు దెబ్బతిన్నాయని అటువంటి పంటలన్నిటికీ నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం అని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి పంట నష్టం అంచనాలను తయారుచేసి ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ పరికరాలకి గతంలో రుణాలు ఇచ్చారని అటువంటి రుణాలు నేడు రుణమాఫీలో కలిపి మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ మోటార్లకి పేర్లు మార్పిడి జరగటం లేదని తక్షణం పట్టాదారుల పేరు మీదకి మోటార్ల పేర్లను మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కున్సోత్ ధర్మ, దొడ్డ లక్ష్మీనారాయణ, సహయ కార్యదర్శి కొండ బోయిన వెంకటేశ్వర్లు, నాయకులు లక్ష్మీ నరసయ్య, శంకర్, శ్రీకాంత్, జగన్నాథం, శ్రీనివాసరావు, కేశవరావు, ఈశ్వర్, గడ్డం వెంకటేశ్వర్లు, బుక్కా శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండి బలరాంకు అభినందనలు తెలిపిన చైర్ పర్సన్ దంపతులు.



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో సమర్ధవంతమైన అధికారిగా పేరు గాంచిన డ్కెరెక్టర్ (పా) ఎన్.బలరాం ఐఆర్ఎస్‌కు సంస్థలోని అత్యున్నత స్థానమైన చ్కెర్మన్ అండ్ మేనేజింగ్ డ్కెరెక్టర్ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. సింగరేణి సీఎండిగా నియామకం కావడం పట్ల బలరాం ఐఆర్ఎస్‌కు కొత్తగూడెం మున్సిపల్ చ్కెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ లెవెన్‌మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ దంపతులు అభినందనలు తెలిపారు. గత ఐదేళ్లుగా సంస్థలోని వివిధ విభాగాలకు డ్కెరెక్టర్‌గా సమర్ధవంతమైన సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందిన బలరాం ఐఆర్ఎస్‌కు అత్యున్నతి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్మిక లోకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయాలని, సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## అటవీశాఖ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం ఆనంద్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారులు భీమ నాయక్ (సి.సి.ఎఫ్.ఓ వరంగల్), కిష్ట గౌడ్ (డి.ఎఫ్.ఓ) లను సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం మల్లారపు మల్లయ్య, ఎస్టేట్ అధికారి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఇరుముడుల కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని పాండురంగాపురం తండా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం దీక్షపొందిన అయ్యప్ప స్వాములకు ఇరు ముడుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్ప దిశా ఎంతో కఠినమైనదని, పవిత్రమైనదన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ స్వామి, నాగిరెడ్డి, పిట్టల రామారావు, గండు భరత్, సోమా వెంకటరెడ్డి, కోటా వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రావ్రష్ట విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన మున్సిపల్ కమీషనర్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్–2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని పాల్వంచ మున్సిపల్ కమీషనర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు అంకిత భావం సామాజిక సవేలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు చింతోజు బ్రహ్మారావు మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా ప్రతి సంవత్సరం చలివేంద్రం, వరద బాధితులకు సహాయం అందించుట, కవులు, కళాకారులను సన్మానించడం ఇతర అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జానిమియా, కన్నయ్య, మురళి, సుందర్‌రావు, కోటయ్య, లక్ష్మయ్య, శ్రీపాద, ఎ.బాహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి గెలుపుకు కృషిచేసిన రజాక్‌కు సన్మానం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – గత నెల 27 న జరిగిన సింగరేణి యూనియన్ ఎన్నికలో కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసిని ట్రేడ్ యూనియన్‌ను ఘన విజయం సాధించిడంలో విశేష కృషి చేసిన నాయకులు ఎం.డి.రజాక్‌ను మైన్స్ రెస్క్యూస్టేషన్ ఉద్యోగులు, తదితర డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులు శాలువలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి గెలిచిందంటే రెవెన్యూశాఖ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఉమ్మడి జిల్లాలోని కోల్ బెల్ట్ ఏరియాలలో గెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోసఫ్‌కిషోర్, పెద్దులు, దుర్గాసింగ్, నరేష్, నాగసాయి సందీప్, రాంబాబు, నాగేశ్వరరావు, ప్రభాకర్, సలీం, ప్రవీణ్, నవీన్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం కాలనీ వాసుల ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవాలి



**– ఎమ్మార్వోకి సీపీఎం వినతి**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –కొమురం భీం కాలనీలో గత నాలుగేళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ప్రజల ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోవాలని చుంచుపల్లి ఎమ్మార్వో కృష్ణకి సీపీఎం నాయకత్వం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఇల్లు లేని నిరుపేదలు వెంకటేశ్వర కాలనీలో గల ప్రభుత్వ ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలియచేశారు. ఇక్కడే స్థిర నివాసం వేసుకొని ఉంటున్న వారు కనీస సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వీరికి అందడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే స్థానిక అధికారులు తిరస్కరిస్తున్నారు అని, అధికారులు ప్రజల దరఖాస్తులు తీసుకొని వారు గుడిసెలు వేసుకున్న దగ్గరే ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**– స్పందించిన ఎమ్మార్వో....**

సీపీఎం వినతికి స్పందించిన ఎమ్మార్వో గుడిసెలు వేసుకున్న ప్రజల దరఖాస్తులు ప్రత్యేకంగా ఎమ్మార్వో కార్యాలయంలో తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీను, భూక్యా రమేష్ నాయకులు బాలకృష్ణ, రాములు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం రెండవ వార్షికోత్సవం వేడుకలు





**కల్లూరు జనవరి 03 (సూర్య న్యూస్):** మండల కేంద్రంలోని తిరువూరు క్రాస్ రోడ్ నందు గల శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం రెండవ వార్షికోత్సవ వేడుకలను దేవాలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు, మరియమ్మ వారి కుమార్తెలు రాధ( ఎక్సైజ్ సీఐ), రుక్మిణి, కుమారుడు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నందు గణపతి, సుబ్రమణ్యస్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్టించారు. ఉదయం 6 గంటల నుండి గణపతి పూజ అమ్మవారికి అభిషేకం మంత్ర పుష్పనీరాజనం, 9 గంటల 18 నిమిషాలకు గణపతి సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారని తెలిపారు. సాయంత్రం మేకపోతు బలిదానం నిర్వహిస్తామని అన్నారు. శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి అవాంతరనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించినట్లు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. తమ కోరికలు తీర్చుతారని గతంలో అమ్మవారికి విన్నవించుకున్న మొక్కులను భక్తులు చెల్లించుకున్నారని తెలిపారు. మొక్కులు తీరిన భక్తులు ధన,ధాన్య రూపేణ అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.

# ప్రజాపాలనలో పేదలకు అభయ హస్తం

### -లబ్ధిదారులతో కాంగ్రెస్ నేతల దరఖాస్తులు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో పేదలకు అభయహస్తం అందిస్తుందని కారేపల్లి సోసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) లు అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ ఆదేశాలతో బుధవారం కారేపల్లి మండలంలో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గని లబ్ధి దారులకు 6గ్యారంటీల పథకాలపై అవగాహన కల్పించి వారితో దరఖాస్తులను చేయించారు. పాతకమలాపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని, రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందేలా చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ పద్మామంగ్యా, సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, సీనియర్ నాయకులు కోటి అప్పారావు, దారావత్ వినోద్, కొత్త వెంకట్, నాగేశ్వరరావు, అరవింద్ సాయి, కట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 3 ఖమ్మం నగరం చదువుల తల్లి భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఖమ్మం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు మొట్టమొదట విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అనాథ పిల్లలకు వితంతువుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే చేపట్టిన సామాజిక ఉద్యమాలకు వెన్నంటే ఉన్న మహనీయురాలని అన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు పద్మాచారి నందిగామ రాజ్ కుమార్ విజయ్ కుమార్ పెరుగు వెంకటరమణ దామల సత్యనారాయణ ఎంబీసీ అధ్యక్షురాలు ఎస్ కే, షకీనా, వరలక్ష్మి, జిల్లేపల్లి సైదులు, నరేందర్, దాసరి శ్రీనివాస్, గొట్టేముక్కల శీను తదితరులు పాల్గొన్నారు.

## విఎం బంజర్‌లో మట్టా జన్మదిన వేడుకలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిఁచారు. ఈ సందర్భంగా వియ్యం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకును కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగా దామోదర్ రావు, వంగ రాంబాబు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, బానోతు కృష్ణ, తేజవత్ హరి, భుఖ్య పుల్లయ్య, వేముల మధు, తదితరులు పాల్గొన్నారు. అలాగే వియం బంజర్ అంబేత్కర్ విగ్రహం వద్ద జిల్లా బిసి సంఘం ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్కూల్ చిన్నారులతో కలిసి కేకును కత్తిరించి జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్, ఎస్కే ముస్తఫా, నాని, గోపరాజు, షేక్ యాకుబ్ పాషా, ఆటో యూనియన్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఆటో డ్రైవర్ల రాస్తారోకో

### -మహిళల ఉచిత ప్రయాణాన్ని రద్దు చేయాలని డిమాండ్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3)కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో తమ జీవనభృతిని కోల్పోతున్నామని తమకు న్యాయం చేయాలని ఆటో డ్రైవర్లు బుధవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో రాస్తారోకో నిర్వహించారు.సింగరేణి నుండి ఆటోలతో ర్యాలీగా క్రాస్‌రోడ్‌కు చేరుకున్న ఆటో డ్రైవర్లు ఇల్లందు ఖమ్మం ప్రధానరహదారిపై రాస్తారోకో చేశారు. మహిళలకు ఉచిత రద్దుచేయాలని, ఆటో డ్రైవర్లకు పరిహారం అందించాలని నినదించారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, షేక్ పాష, చింతల శ్రీను, ఖలీలూల్లాఖాన్,షఫీ, పెద్దమ్మ పుల్లయ్య, గౌసు,జావీద్,తోడేటి రమేష్,దుండి సైదులు, దంతాల వెంకట్,జయం నాగేశ్వరరావు,భూక్యా కిషన్,అక్కుల శ్రీను, వెంకన్న,మల్సూర్,మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు,గొప్ప సంఘ సేవకురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లి,బైరవునిపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీజేపీ,మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు,షర్ఫుద్దీన్, పాగర్తి సుధాకర్, మోహినుద్దీన్,తొగాటి నాగచారి,సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.బైరవునిపల్లి లో జరిగిన కార్యక్రమంలో పెద్దపాక వెంకటేశ్వరరావు, పెద్దపాక విజయ్కుమార్, -గోపి ఉపేందర్. మాతంగి రత్నం. గండు సైదులు తదితరులు పాలొన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3) ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) కే.రవిబాబు బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, ప్రయోగశాలలను పరిశీలించారు. ల్యాబ్‌లలో పరికరాల పనితీరును పరిశీలిచారు. కళాశాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. బోధనబోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా అధ్యాపకులు శ్రమించాలన్నారు. వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధచూపి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితాలలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన కానిస్టేబుల్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కృష్ణ అస్వస్థతకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి పోలీస్టేషన్ లో డ్యూటీ లో ఉన్న కృష్ణ అనే కానిస్టేబుల్ బుధవారం స్టేషన్ లో ఒక్కసారిగా కుర్చీ లోని నుంచి కిందపడిపోయాడు. గమనించిన సహచర పోలీసులు హుటాహుటీనా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు.

ఎస్సై జీ.సతీష్ హస్పిటల్ లో దగ్గర ఉండి వైద్య పరీక్షలు చేయించారు. ఆరోగ్యం కుదటపడే వరకు హస్పిటల్ లోనే ఉన్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి ప్రథమ చికిత్స చేయించారు.కుర్చీ లో నుంచి పడిపోయిన క్రమంలో చేతికి స్వల్ప గాయమైంది. చికిత్స పొందుతున్న కానిస్టేబుల్స్ ను పలువురు పరామర్శించారు.

# సింగరేణిలో ప్రమాదం

## – శిక్షణలో ఉన్న ఇద్దరు ఎం.వి.టి.సి విద్యార్థులకు తీవ్ర గాయాలు

## – ఒకరికి రెండు కాళ్ళు,ఒకరికి నడుం విరిగినట్లు సమాచారం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో ప్రమాదం జరిగి ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి.బుధవారం ఎం.వి.టి.సి క్లాసులకు హజరైన విద్యార్థులతో ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా చెట్లు నరికిస్తుండగా ప్రమాదం జరిగి కిందపడటంతో ఒకరికి రెండు కాళ్ళు,మరొకరికి నడుముకు తీవ్రగాయం అయినట్లు విస్వసనీయ సమాచారం. ఘటన జరిగిన అనంతరం గుట్టుచప్పుడు కాకుండా హుటా,హుటిన స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రదమ చికిత్స నిర్వహించి ,అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తుంది.రక్షణ చర్యలు చేపట్టకపోవటం...అధికారుల పర్యవేక్షణ లేకుండా క్లాసులకు హజరైన వారి చేత డి.ఎల్.ఆర్ పనులు చేపిస్తుండటంతో ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై వివరణ కోరేందుకు సింగరేణి అధికారులని ఫోన్ లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



**కల్లూరు జనవరి 3 (సూర్య న్యూస్):**

కల్లూరు పట్టణంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు ఆళ్ళకుంట నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆళ్ళకుంట నరసింహారావు, కె వి ఆర్ కేక్ కట్ చేసి అభిమానులకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్, దామాల రాజు ,దామాల సురేష్ బాబు, ఎనుముల రాము యాదవ్, కట్టా గోపాలరావు, బాబా ,సంపశాల వెంకటకృష్ణ ,షేక్ పాషా, గంగుల వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు నివాళ్లు అర్పిస్తున్న ఐద్వా నేతలు

## –ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3) సావిత్రిబాయి పూలే జయంతిని కారేపల్లి మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాణిక్యారంలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ విద్యద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యమని నమ్మి ఆ దిశగా భర్త జ్యోతిరావ్‌పూలే కలిసి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కులవ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడరన్నారు. సావిత్రిబాయి పూలే స్పూర్తితో మహిళలు ఉద్యమాలలోకి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు మేకల స్వరూపరాణి, డేగ వీరలక్ష్మి, అజ్మీర సునిత, నున్నా రమ, గడ్డబోయిన సుజాత, లాలమ్మ, జ్యోతి, పోతర్ల నవ్య తదితరులు పాల్గొన్నారు. విద్యాసంస్థలలో సావిత్రిబాయి జయంతి కారేపల్లిలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరిపారు. సావిత్రిబాయి చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మహిళనోద్ధరణకు ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య పాల్గొన్నారు.

# మనువాదాన్ని అంతం చేద్దాం.. రాజ్యాంగాన్ని కాపాడుదాం

## –కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

## –కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద వున్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించిందని భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారనీ,నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారని, సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు.పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, సహాయ కార్యదర్శి బొట్ల సాగర్ ఉపాధ్యక్షులు నకరికంటి చిరంజీవి, నగర నాయకులు జెర్రిపోతుల కిరణ్, గొర్రెముచ్చు శాంతయ్య, ఆరెంపుల ఉపేందర్, చమన్ రాము, షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే193వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## –జాతీయ బి.సి.సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న విగ్రహాలకు పూలమాలలు జాతీయ బి.సి.సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామ మూర్తి ఘనంగా నివ్వాలర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల కు చదువులు నేర్పించిన మొట్టమొదటి గురువు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు .మహాత్మ జ్యోతిరావు పూలే తన శ్రీమతి అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించి రాత్రిపూట బదులు పెట్టించి మహిళల కోసం వితంతువుల కోసం చదువు నేర్పించి సంఘసంస్కర్తగా పేరుగాంచిన మొదటి ఉపాధ్యాయు రాలు గా పేర్గాంచారని , సావిత్రిబాయి పూలే జన్మదిన రోజున జనవరి మూడో తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంటరానితనాన్ని రూపుమాపి బహుజనల కోసం ఎంతో సేవ చేసిన మహనీయురాలి సేవలు మనమందరం అందిపుచ్చుకొని ఆమె అడుగు జాడలలో నడవాలని, ముఖ్యంగా మహిళా సోదరీమణులు చైతన్య కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ ఎంబీసీ అధ్యక్షురాలు ఎస్ కే షకీనా మహిళా రాష్ట్ర నాయకురాలు వడ్డే బోయిన వరలక్ష్మి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విజయ్ కుమార్ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.